


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 3 జూన్ 2025 పేజీలు 10


జలమండలిలో ఘనంగా
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం
జాతీయ పతాకం ఎగురవేసిన ఎండి అశోక్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జలమండలి అధికారులు, ఉద్యోగులు, వినియోగ దారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఆపరేషన్స్ డైరెక్టర్లు వీఎల్ ప్రవీణ్ కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జీఎంలు తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ జలమండలి డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లోనూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జలమండలి అధికారులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి బిడ్డ చావుకు
# కలెక్టర్ బాధ్యత వహించాలి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు..డాక్టర్లు లేకపోవడంతో గర్భిణీస్త్రీకి నర్స్, ఏఎన్ఎం ప్రసవం చేశారని..వైద్యం వికటించడంతో తల్లి పుట్టిన శిశు మృతి చెందడం బాధాకరమైన విషయం అని అన్నారు...బాలనగర్ ప్రాథమిక వైద్యశాలలో బాధితురాలు కుటుంబ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి బిడ్డ చనిపోయారంటూ కుటుంబ సభ్యుల ఆవేదన చెందారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 90 డెలివరీలు చేసేవారు అని డెలివరీ అయిన తల్లికి కెసిఆర్ కిట్ అందిస్తే దానిని తొలగించారు కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. కూకట్ పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రులు చిన్నగా ఉండటం వల్ల పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించాం అని అన్నారు. మిగతా 2లో

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా ఉద్యోగులు
# బాగా పనిచేస్తున్నారు
-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా అధికార,ఉద్యోగులు బాగా పనిచేస్తున్నారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయన పాల్గొని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేసి పుష్పంజలి ఘటించి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా మానవత దృక్పథంతో పనిచేస్తున్న జిల్లా అధికారులు,ఉద్యోగులు అభినందనీయులని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, డా.ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి, హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి.సాయిరాంతోపాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లు బంగారు తెలంగాణ పాలన
మల్కాజిగిరిలో ఘనంగా..తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాలన బంగారు తెలంగాణగా పేరొందినదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బి ఆర్ యస్ నాయ కులు జెఎసి వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హజరైన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్య మకారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు : గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరీన రోజు, మూడున్నర కోట్ల ప్రజల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కె.సి.ఆర్ నాయకత్వంలో సాధించిన రోజు, స్వపరిపాలనకి పునాది పడిన రోజు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు అన్నారు. సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్లోని మాధవరం కాలనీలో గల డివిజన్ పార్టీ కార్యాలయం, వెంకటేశ్వర నగర్ 33బ్లాక్ నందు డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తనయుడు మాధవరం కౌశిక్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బి .ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి ఉద్యమ కారులకు సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ నాయకత్వంలో సాధించిన రోజు స్వపరిపాలన కి పునాది పడిన రోజు అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, మాచర్ల భద్రయ్య, అనిల్, లక్ష్మణ్, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సత్యనారాయణ, మధు, బాబు, వెంకటరెడ్డి, శ్రీనివాస్ సాగర్, రమణారెడ్డి, కొండలరావు, శ్రీనివాస్, రామచందర్, రాజేందర్, శంకర్ గౌడ్, నరసింహారెడ్డి, టీ కృష్ణ, ఎంజాల యాదయ్య, అఖిల్, వాసు, దుండగుల శ్రీనివాస్, పంతులు మల్లయ్య, సోమన్న, సోమేశ్, అరవింద్, రాములు, శైలజ, లక్ష్మీకాంతం, మాధవి రెడ్డి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ క్లస్టర్‌లో టి.బి. ముక్త్ అభియాన్‌ను ప్రారంభించిన ఎస్.పి.హెచ్.ఓ. డా. సాయిబాబు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రధాన మంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన తిరుమలగిరి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎస్.పిహెచ్.ఓ.డా. సాయిబాబు ఆధ్వర్యంలో అభియాన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి.బి. వ్యాధిపట్ల అవగాహన,చికిత్సకు సంబంధించిన అన్ని వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆరోగ్య అధికారులు,సమాజ సేవలకులు,స్థానిక నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ టి.బి. నిర్మూలన ప్రయత్నాలను త్వరిగతిన ముందుకు తీసుకెళ్ళడానికి ,ముందస్తు గుర్తింపు, ఉచిత చికిత్త,సమాజ సమీకరణద్వారా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందన్నారు. హైదరాబాద్ నవీన రోగ నిర్ధారణ,సమాజ మద్ధతు,అవగాహన కార్యక్రమాలద్వారా టి.బి.ని నిర్మూలన చేయడానికి కట్టుబడి ఉందని,లక్షణాలను ముందస్తుగా గుర్తించడం,సకాలలో చికిత్స,ప్రాణాలను కాపాడడానిఎంతో కీలక పాత్రను పోషిస్తుందన్నారు. రెండు వారాలకంటే ఏక్కువ కాలం కొనసాగే నిరంతర దగ్గు,రక్తం,శ్లేష్మంతో దగ్గు శ్వాస తీసుకునేటప్పుడు ,దగ్గినప్పుడు ఛాతీ నొప్పు,అసౌకర్యం,వివరించలేకపోవడం, బరువు తగ్గడం,ఆలసట ,బలహీనత, సాయంత్రం పూట జ్వరం,రాత్రిపూట చెమటలు,ఆకలి లేకపోవడం,శ్వాస ఆడకపోవడం,గొంతువద్ద శోఖఉసర గ్రంథుల వాపు లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. సాయిబా,డా. అవంతి,డా. సరిత,ఇతర సిబ్బంది,మరిన్ని వివరాలకోసం,లక్షణాలను నివేదించడానికి లేదా సహకరించడానిఇకి టి.బి. హెల్ప్ లైన్ 1800-11-6666 లేదా ప్రభుత్వ వెబ్‌సైడ్‌ను సంప్రదించాలి.

# 60 ఏండ్ల కల నిజమైన రోజు : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సుధీర్ఘ స్వప్నం.. సాకారమైన దినం నేడు.. దశాబ్దాల ఆశయాలు.. ఆశలు ఆకాంక్షలు ఫలించిన రోజు.. 60 ఏండ్ల కలనిజమైన రోజు జూన్2 నేడు పరిపూర్ణ రాష్ట్రం హక్కుకోసం పోరాడిన ప్రతి తెలంగాణ వాసికి వందనం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం వెంగళరావునగర్ కాలనీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి హాజరై అత్యున్నత స్థాయిలో పనిచేసి పదవి వరమణ పొందిన మేధావుల మధ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఈ శుభ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎం.రంగారావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ (జైల్స్), ఎస్.వెంకటేశ్వర్లు చీఫ్ కమర్షియల్ మేనేజర్, ఎస్.రామ మూర్తి, సారంగరావు, ప్రొఫెసర్ టివి రెడ్డి, లక్ష్మీకాంత్‌రావు, కాలనీవాసులు వాసు, చంద్ర శేఖర్, గురునాథరావు, నాగరాజు, సిద్దు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్ధులకు అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్ధులకు అన్నదాన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ మాట్లాడుతూ చిన్నారులు ఎదగడానికి వారికి హక్కులు ఎంతో ముఖ్యమైనవని, చదువు, స్వేచ్ఛ భావ వక్రీకణ హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి మనిషి ఏదో ఒక రోజు సామాజిక సేవలో పాల్గొని సమాజంలోని పేదలు, అనాథలు, వికలాంగులకు సేవ చేయాలని ఆకాంక్షించారు. సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు జగడం సుజాత రామక్రిష్ణ, రెడీ టు సర్వ్ ఫౌండర్ పెద్ద శంకర్, సొసైటీ సభ్యులు చేపూరి సునీత, ల్యాబ్ కిరణ్, శ్రీనివాస్, చేపూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయం ప్రాంగణంలో కమీషన్ గౌరవ సభ్యులు ప్రత్యేకంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శివాది ప్రవీణ,గౌరవ సభ్యులు డా. బి. కిశోర్‌ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ కమ్ పి.ఎస్ టు చైర్‌పర్సన్ బి.వి.ఏ. విజయ్, అసిస్టెంట్ రిజిస్టార్ షాబుద్దీన్,ప్రజా సంబంధాల అధికారి పి. శ్రీనివాస్‌రావుతోపాటు సహా కమీషన్ సీనియర్ అధికారులు,ఇతర సిబ్బంది,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లు బంగారు తెలంగాణ పాలన



మొదటిపేజీ తరువాయి...

గాంధీ పార్కులో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా ఎన్నో అవమానాలను వివక్షతను ఎదుర్కొని తెలంగాణ సాధన కోసం కష్టనష్టాలను ఎదుర్కొని, ఎందరో తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానాలు చేశారని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఎగుర వేసి తెలంగాణ సాధించడానికి సారధిగా వ్యవహరించి ఆత్మ బలిదానానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన రతనాల వీణ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, ఉపేందర్, భాగ్యానంద్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, జీకే హనుమంతరావు, చిన్నాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి బిడ్డ చావుకు

# కలెక్టర్ బాధ్యత వహించాలి

మొదటిపేజీ తరువాయి...

తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో వంద పడకల 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశామన్నారు. టెండర్ల ప్రక్రియ ముగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు గుర్తు చేశారు.బాలానగర్ కెపిహెచ్బి కాలనీలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపట్టాలని పలుమార్లు కలెక్టర్ ని కోరినా పట్టించుకోలేదు అని అన్నారు.. సరి అయిన వైద్య సదుపాయాలు .. డాక్టర్లు లేక కలెక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లిబిడ్డ చనిపోయారు అని అన్నారు. తల్లి బిడ్డ చావుకు కారణంగా కలెక్టర్ బాధ్యత వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.చనిపోయిన కుటుంబ సభ్యులకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బేక్‌మెన్స్ ప్రీమియం గోధుమ పిండి ప్రారంభం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో మహార పుష్య అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తమ బేక్‌మెన్స్ ప్రీమియం గోధుమ పిండిని సోమవారం ప్రారంభించింది. వ్యూహాత్మక విస్తరణతో, ఇప్పటికే దేశీయ, అంతర్జాతీయ ఆహార బ్రాండ్లకు నమ్మకంగా సరఫరా చేస్తున్న ప్రీమియం-గ్రేడ్ గోధుమ పిండి ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్‌కు అందుబాటులోకి వచ్చింది మహార పుష్య ప్రతినిధులు తెలిపారు. బేక్‌మెన్స్ గోధుమ పిండి బిస్కెట్లు, బ్రెడ్‌లు, బ్రౌనీలు వంటి ఉత్పత్తుల తయారీలో ఉపయోగించ బడుతొందని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ ఆధునిక సాంకేతికతతో నడుస్తున్న ప్లాంట్, ప్రముఖ ఆహార బ్రాండ్లు విశ్వసించే గోధుమ ఉత్పత్తులను ఇప్పుడు హైదరాబాద్‌లోని హోల్‌సేల్ మార్కెట్లకు నేరుగా అందిస్తోందని వివరించారు. కంపెనీ ప్రోత్సాహకులు రాకేష్ కుమార్ అగర్వాల్, ఇందు అగర్వాల్ గత రెండు దశాబ్దాలుగా ఆహార పరిశ్రమలో, ముఖ్యంగా బ్రిటానియా ఇండస్ట్రీస్‌తో అనుసంధానంగా పనిచేస్తూ అపారమైన అనుభవం కలిగినవారు. వినియోగదారుల అవసరాలను బాగా అర్థం చేసుకుని, వారి అనుభవంతో నడిచే ఫ్లోర్ మిల్ లో అత్యున్నతమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు వెల్లడించారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- పతి ఒక్కరు మూడు నెలల రేషన్ కోటాను సద్వినియోగపర్చుకోవాలి : కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మూడు నెలల రేషన్ కోటాను తప్పనిసరిగా తీసుకోవాలని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని వివిధ రేషన్ షాప్ ల వద్ద రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి పలువురి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా జూన్, జూలై,ఆగస్టు మాసాలకు చెందిన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో గత మూడు మాసాలుగా రేషన్ షాపుల ద్వారా వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు సన్న బియ్యం పంపిణీ తో ప్రతి ఒక్క పేద కుటుంబం ఆనందంగా ఉన్నట్లు ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు నాతో స్వయంగా చెప్పినట్లు తెలిపారు. గత మూడు మాసాలుగా తాము సన్న బియ్యం తింటూ ఆనందంగా ఉన్నట్లు తెలిపారని పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు లబ్ధిదారులు సహకరిస్తూ క్యూలైన్ పాటిస్తూ ప్రతి ఒక్కరు రేషన్ బియ్యాన్ని తీసుకువెళ్లాలని కోరారు మూడు నెలల కోటాను ఒకేసారి ఇస్తున్నందున కొద్దిగా ఆలస్యం అవుతుందని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పలుసం శ్రీధర్ గౌడ్, సుధీర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,నరేష్, శివ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరు పాత జ్ఞాపకాలలో జర్నలిస్టులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులుగా మేము సైతం నాడు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ క్లాక్ టవర్ సమీపంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద కమిటీ సభ్యుల తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులకు పుష్పాంజలులు అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిన పవిత్రమైన రోజును మనం గౌరవంగా జరుపుకుంటున్నాము అని తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది అని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాయింట్ సెక్రటరీలు కిరణ్ బెజడి, జాయింట్ సెక్రటరీ శ్రవణ్, కమిటీ సభ్యులు అనిల్ కుమార్, మహిళా కమిటీ సభ్యురాలు కరుణతో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారంలో రాణించాలి: ఎస్‌హెచ్‌ఓ సైదయ్య



జవహర్ నగర్ , మేజర్‌న్యూస్ ః నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడి సమయం వృధా చేసుకోకుండా ప్రత్యామ్నాయంగా వ్యాపారంలోనూ రాణించవచ్చని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్ సైదయ్య అన్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగుడ మున్సిపాల్టీలోని అయ్యప్ప కాలనీ బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ పక్కన బైరపాక గుణదేవ్,దర్మదేవ్ ఏర్పాటు చేసుకున్న స్వచ్ఛత ఫుడ్స్ స్పైసెస్ (ఇంటి అధారిత మసాలా తయారి) షాపును సోమవారం ఎస్‌హెచ్‌ఓ ఎస్ సైదయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛత ఫుడ్స్ నాణ్యత ప్రమాణాలతో కూడిన మసాలాలను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ ఇద్రీస్ ఆలీ, కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు, మాజీ కౌన్సిలర్ గోగుల సరిత వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, నందమూరి నగర్ వ్యవస్థాపకఅధ్యక్షులు బైరపాక బెంజిమన్, నాయకులు సమ్మిరెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి, రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథ 'ఆలయం 'పూర్తి!



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః చిక్కడపల్లిలోని శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి నగర కేంద్ర గ్రంథాలయం సిటీ సెంట్రల్ లైబ్రరీలో శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మ వారి ఆలయ నిర్మాణం పూర్తి అయ్యింది. గ్రంథాలయం ఏర్పాటు అయిన తొలి రోజుల నుండి చెట్లుపుట్టలో ఉన్న అమ్మవారిని గ్రంథాలయ ఉద్యోగులు పూజలు చేస్తూ ఇన్నేళ్ళుగా కాపాడుకున్నారు. కొత్త ఛైర్మెన్ వచ్చిన డిసెంబర్ 2024 నుండి ఆలయనిర్మాణం పనులు ప్రారంభించారు.ఐదునెలలు ఏకధాటిగా నిర్విరామంగా ఆలయనిర్మాణపు పనులు వేగవంతంగా సాగాయి. గత ప్రభుత్వం లో ఛైర్మెన్ కే.ప్రసన్నారామ్మూర్తి ఉన్నప్పుడే ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. బోనాల ఉత్సవాలను కూడా ఘనంగా జరుపుకున్నారు. గత ప్రభుత్వం లో బోనాల సందర్భంగా ఏర్పడిన అమ్మవారి ఆలయ కమిటీ స్థానంలో ఆలయ పునర్మిణంగా సందర్భంగా కొత్త కమిటీని వేసి పనులను వేగవంతం చేసారు. గత శనివారం అమ్మవారి విగ్రహం కూడా వచ్చింది. గ్రంథాలయ ఉద్యోగులు ఘనంగా అమ్మవారికి హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ఈనెల 4నుండి మూడు రోజుల పాటు రేణుకాఅమ్మవారి ప్రతిష్టాపన ,హోమాలు,పూజలు నిర్వహించనున్నారు.

## తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన టిఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అసెంబ్లీ ఏదురుగానున్న తెలంగాణ అమరవీరుల స్థూపంవద్ద టి.ఎన్.జి.ఓస్ యూనియన్ స్కూల్ ఏడ్యుకేషన్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఎం. భాస్కర్,యూనిట్ ప్రతినిధులు పాల్గొని అమరవీరుల స్థూపంవద్ద పూలమాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్,ప్రియ, మోయిన్, ముజాహిద్, సుదర్శన్, శ్రీనివాస్‌బాబు,చంద్రశేఖర్,అరుణజ్యోతి, యోగి,ఐజాజ్,రవి లావణ్య,పవన్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏ.డి. శ్రీనివాస్‌రెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గన్‌ఫౌండ్రిలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రాంగణంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతకాన్ని ఏగురవేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టి.ఎన్.జి.ఓస్ యూనియన్ స్కూల్ ఏడ్యుకేషన్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఎం. భాస్కర్,యూనిట్ ప్రతినిధులతోకల్సి కేక్‌ను కట్ చేసి,అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు అసిస్టెంట్ డైరెక్టర్ జూపల్లి నర్సింగ్‌రావు,ఫోరం ప్రతినిధులు ప్రేమ్,ఎం.రవి,జయంతిరెడ్డి, ప్రియ,మోయిన్,ముజాహిద్,సుదర్శన్,శ్రీనివాస్‌బాబు,చంద్రశేఖర్,శివ,కనీజ్ ఫాతిమా,రామకృష్ణారెడ్డి, ప్రవీణ,హైమావతి,సాజిద్,స్వరూప,దేవిప్రసాద్,మీర్జా, విజయ్‌కుమార్,లక్ష్మిపతి,శశికళ,సునీత తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విజయనగర్‌కాలనీలోని ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ప్రత్యేకంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి,అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ ఏ. ప్రశాంతి,సీనియర్ అసిస్టెంట్ కన్యాకుమారి,స్పెషల్ ఆర్.ఐ.వినయ్‌కుమార్,ఎం.పి.ఎస్.ఓ. వినోద్‌కుమార్,టైపిస్ట్ స్వప్న,రికార్డు అసిస్టెంట్లు సునీత,ఆశోక్,వి.ఆర్.ఓ. కె. నర్సింహ్మారెడ్డి,జూనియర్ అసిస్టెంట్ లావణ్య,ఫీజాఉద్దీన్,డేటా ఏంట్రీ ఆపరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి,సుప్రియతోపాటు మసీఉద్దీన్ టిల్లు గణేష్ లు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నమయ్య సంగీత నృత్యోత్సవం..!!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః అన్నమయ్యసంగీత నృత్యోత్సవాన్ని అన్నమయ్య జయంతి సందర్భంగా నగరానికి చెందిన ' జైజవాన్ జైకిసాన్ జైకళాకార్ ఆర్గనైజేషన్' -వ్యవస్థాపక అధ్యక్షులు కే.వెంకట రమణారావు ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించింది.డివోషన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఈ వేడుకను రికార్డు చేయడం విశేషం.టీటీడీ మహతి ఆడిటోరియంలో 2 రోజుల పాటు వైభవంగా నిర్వహించారు.8మంది గురువులు , వారి శిష్యబృందం ఈ పండుగలో పాల్గొన్నారు.బాలల నృత్యాలు అలరించాయి.ప్రసన్నరెడ్డి, వెంకటప్రమోధ్‌కుమార్, కీర్తి, కావేరినాగజ్యోతి, నిఖిత, శ్వేత, భవాని, ఛాయా చంద్రిక , నర్మద, సుధాకామేశ్వరి, రాజేందర్, వాణిచంద్ర , మానిషాగుప్త -నృత్యగురువులు పాల్గొన్నారు., డా.విజయలక్ష్మి, కళ్యాణి,నవ్య-సంగీత గురువులు పాల్గొన్నారు. ఎం.సుగుణమ్మ,పాకాల అశోక్‌కుమార్, ముద్రనారాయణ,బి.రమణ,కొత్తపల్లి ముని రత్నం అతిథులుగా హాజరయ్యారు.

IN THE COURT OF THE HON'B LE 1st
ADDL JUNIOR CIVIL JUDGE
AT HAYATNAGAR , R.R. DIST
O.S,NO 312 OF 2025

BETWEEN

1. Sri Utukuri Dileep Kumar S/o Sri Late Utukuri Hrisheekesa Gupta age 74 years Retired employee R/o Flat No 105 Apsara Apartments, Srinagar Colony, Yellareddy Guda, Hyderabad and others ...Plaintiffs

AND

1. The Executive Magistrate & Thasildhar of Abdullapurmet Mandal RangaReddy District. 2. Sri Kandhadi Chandra Shekar ReddyS/o Krishna Reddy 37 years occ Business, R/o H.No. 2-37 Thurkaguda Village of Ibraimpatnam Mandal in R.R. District, Telangana State . 3. Sri Kandhada Madhusudhan ReddyS/o Prabhakar Reddy 32 years occ Business, R/o H.No. 1-24 Thurkaguda Village of Ibraimpatnam Mandal in R.R. District Telangana State .
4.All concerned whomsoever ...Defendants

PUBLIC NOTICE

The general public hereby informed that the plaintiffs shown above have filed a suit i.e 312/2025 In The court of The Hon'ble 1st Addl Junior Civil judge at Hayath Nagar to declare them as legal heirs of deceased Smt Late Utukuri Sowdamini w/o Utukuri Hrisheekesa Gupta as who had died on 11-03-2006 intestate of her property situated at out skirts of Turkayamjal municipality.
In the process of adjudication, the case was posted to 12-06-2025 for objection of interceded person or persons.Thereby whoever interested,in respect of subject matter, may submit objections if any either person or pleader by approaching to The Hon'ble 1st Addl Junior Civil Judge court at Hayath Nagar on 12-06-2025 at 10-30 a,m. otherwise the matter will be decided as per the Law in your absence.

SCHEDULE OF PROPERTY

Open plots No 153&154 measuring 400 Sq. yards situated in Survey No 235 at Nava Bharathi Housing colony in Turkayamjal Municipality in R.R.Dist, Boundaries of propertyNorth: Plot No 155 ,South:25 feet wide Road , East:plot No 151& 152 West:25 feet wide road

( BY ORDER OF THE COURT)
NINGESH MESTRI& ASSOCIATES ,
M.VEERA REDDY, ADVOCATES,
9441260824, FLAT NO 103,ROAD NO 1
NAVATHA TOWERS DILSUKNAGAR
HYDEDRABAD,TELANGANA .

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా వనస్థలిపురం హుడా స్థలాలు

- వనస్థలిపురం హుడా కాలనీ ఓపెన్ స్థలంలో ఆదివారం అర్ధ రాత్రి యువకుల వీరంగం
- పార్క్ చేసిన వాహనాల పైకి ఎక్కి డాన్సులు - కారు అద్దాలు ధ్వంసం - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు
- యువకుల వీరంగంతో కాలనీ వాసుల ఇక్కట్లు - కొరవడిన పోలీసుల నిఘా
- రాత్రి వేళల్లో ఓపెన్ స్థలాల్లో మధ్యం, గంజాయి సేవిస్తు హల్ చల్ చేస్తున్న యువత
- పోలీసులు దృష్టి సారించి నియంత్రించాలన్న హుడా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌రాజ్, సతీష్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలోని ఏ ప్రాంతంలో లేని పార్కులు, హుడా స్థలాలు కేవలం వనస్థలిపురంలోనే ఉన్నాయి. ఇక్కడ ఉన్న కొన్ని స్థలాలు పార్కులుగా అభివృద్ధి చెంది కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. కొన్ని స్థలాలను యువత కోసం క్రీడా ప్రాంగణాలుగా తీర్చి దిద్దారు. అయినా కాలనీలలో ఇంకా కొన్ని ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న స్థలాలతో పాటు క్రీడా మైదానాలను కొంత మంది యవకులు తమ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత కొన్ని రోజుల క్రితం వనస్థలిపురం బికెఎస్ గ్రౌండ్‌లో అర్ధరాత్రి వరకు యవకులు మధ్యం సేవిస్తు కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అడిగిన వారిపైకి దాడులకు దిగుతున్నారని కాలనీవాసులు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న సంగతి విదితమే. అదే విధంగా వనస్థలిపురం గణేష్ టెంపుల్ దగ్గరలో ఉన్న ఓ ప్రభుత్వ స్థలంలో రాత్రివేళల్లో యువకులు చేరి మద్యం సేవిస్తున్నారంటు కాలనీ వాసులు వాపోయారు. వనస్థలిపురం క్రాంతి హిల్స్ కాలనీలోని స్కేటింగ్ గ్రౌండ్‌లో కూడా రాత్రి వేళల్లో యువకులు గుంపులుగా చేరి బర్త్ డే వేడుకలు చేసుకోవడం, మధ్యం సేవిస్తు చిందులు వేయడం లాంటి సంఘటనలు జరిగి ప్రశ్నించిన వారిపై దాడులకు దిగిన సంఘటన జరిగింది. తాజాగా వనస్థలిపురం హుడా కాలనీ ( ఏ టైప్ కాలనీ ) లోని హుడా స్థలంలో కాలనీల వాసులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకుంటారు. ఈ హుడా స్థలంలో కొంత మంది యువకులు రాత్రి వేళల్లో మధ్యం సేవిస్తు చిందులు వేస్తున్నారు. ఈ దారిలో పోలీసుల పెట్రోలింగ్ తక్కువ ఉండడం, గ్రౌండ్‌లో కూర్చొని తాగడానికి పార్కింగ్ చేసిన వాహనాలు అడ్డుగా ఉండడంతో యువకులు గుంపులుగా చేరి మధ్యం, గంజాయి సేవిస్తున్నారని ప్రశ్నించిన వారిని అసభ్య పదజాలంతో దూషిస్తు దాడులకు దిగుతున్నారని కాలనీ వాసులు వాపోయారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి హుడా స్థలంలో కొంత మంది యువకులు మధ్యం మత్తులో కార్లపైకి ఎక్కి డాన్సులు చేయడంతో పాటు ఒక కారు అద్దాలు ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం విషయాన్ని తెలుసుకొని కారు యజమాని ఈ విషయాన్ని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆనంద్‌రాజ్, సతీష్‌కుమార్‌లకు తెలియజేయడంతో వారు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు విచారణ చేసి కారు అద్దాలు ధ్వంసం చేసిన పోకిరీలను పట్టుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో రెండు ప్రభుత్వ ఓపెన్ స్థలాలు ఉన్నాయని యువకులు అర్ధరాత్రి వేళల్లో మధ్యం సేవిస్తు కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దయచేసి పోలీసులు పెట్రోలింగ్ పెంచడంతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేసి పోకిరీల అరాచకాలను నియంత్రించాలని హుడా కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్‌లు కోరారు.

## ప్రజా సంక్షేమంలో పలు సంక్షేమ పథకాలు రేవంత్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని, ప్రజా సంక్షేమంలో పలు సంక్షేమ పథకాలు రేవంత్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియామ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎండిఏలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన మెట్రోపాలిటన్ కమిషనర్ సర్పరాజ్ అహ్మద్**







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):అమీర్పేట లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడడానికి ఎంతోమంది ఉద్యమకారులు తమ ప్రాణాలను అర్పించారని అట్లాగే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మీ మేధావిల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లికి ఆయన నివాళులర్పించారు. భారతదేశ చరిత్రలో భాషా ప్రాతిపదిక రాష్ట్రంగా ఏర్పాటు చేయడంపై తెలంగాణ రాష్ట్రం ప్రాముఖ్యతను కొనియాడారు. హైదరాబాద్ మహా నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చడానికి హెచ్ఎండిఏ చురుకైన పాత్ర పోషిస్తుందని తెలంగాణ వేగవంతమైన పట్టణాభివృద్ధికి అత్యంత ప్రగతిశీల డైనమిక్ రాష్ట్రంగా అభివృద్ధి చెందడానికి హెచ్ఎండిఏ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. దేశంలోనే అత్యంత ప్రగతిశీల చైతన్యవంతమైన రాష్ట్రం తెలంగాణ అన్నారు.

జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ కూడా సమావేశంలో ప్రసంగించారు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. పట్టణ మౌలిక సదుపాయాలు పెంపొందించడంలో హెచ్ఎండిఏ ప్రణాళిక ప్రాముఖ్యతను నాయకత్వం నిరంతర ప్రయత్నాల గురించి ఆయన తెలంగాణను స్థిరమైన పట్టణాభివృద్ధి కి నమూనా రాష్ట్రం మన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్ ,రాజేంద్రప్రసాద్ నాయక్, హెచ్ జి సి ఎల్, సిజిఎం, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ , బి పిపి ఓఎస్డి ,మరియు హెచ్ఎండిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర సాకారం

**-కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి**



అమీర్ పేట,మేజర్ న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర స్వప్నం సాకారమైందని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సనత్ నగర్ బస్టాండులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ టిఆర్ఎస్ అన్నారు. మేధావులు,విద్యావంతులు, సబ్బండ వర్గాలను ఏక తాటిపైకి తెచ్చి ఉద్యమ పార్టీగా తెలంగాణవాసుల స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని వివరించారు. అందుకు నాయకత్వం వహించిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకులు మిర్జా ఖలీల్ బేగ్, రాజేశ్ ముదిరాజ్,పురుషోత్తం,జి.రాజు, రవి, అనంత రెడ్డి,సత్యనారాయణ,మల్లేశ్ యాదవ్,రుక్మిణి,షఫీ,బుచ్చి లింగం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగురవేసిన సూపరింటెండెంట్ డా. ఆనంద ఆచార్య



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. ఆనంద ఆచార్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ.డా. అనిల్‌కుమార్,అసోసియేట్ ఫ్రొఫెసర్లు డా. సంపత్‌రావు,డా. రత్నకుమారి, అసిస్టెంట్ ఫ్రొఫెసర్ డా. రమేష్,డా. స్వామి,టి.ఎన్.జి.ఓ.యూనిట్ అధ్యక్షులు తూంకుంట రాజు,,కార్యదర్శి భాస్కర్,రవి, సురేందర్, శ్రీనివాస్‌తోపాటు నర్సింగ్, ఆఫీసర్స్,నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రిన్సిపల్ ప్రేమలత జాతీయ జెండాను ఆవిష్కరించి భారత మాత, చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలు, బలిధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్, ఫిజికల్ ట్రైనర్ కిరణ్ సాగర్, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు, కష్టసుఖాల మధ్య నిర్మాణం పొందిందని తెలిపారు.ఆ పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లప్పుడు ఉంది అని అన్నారు.అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని శంకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసేలా జనసేన తర్వలోనే బలంగా ఎదుగుతుంది దానికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే మొదలైందని అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ నాయకులు కావ్య మండపాక ,శిరీష , అనిత గాలి ,ద్రాక్షాయణి ,జనసేన నాయకులు, యడమ రాజేష్, మండలి దయాకర్ , మాధవరెడ్డి, కొల్లా శంకర్ భోగాది వెంకటేశ్వరరావు , కార్యకర్తలు, రామలింగం జనసేన పార్టీ నాయకులు , వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరవద్దు

### కొల్లూరు కేసీఆర్ నగర్ 93 బ్లాక్ అధ్యక్షుడు జయ్ కుమార్ గుప్తా



హైదరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువద్దని కొల్లూరు లోని కేసీఆర్ నగర్ లో గల 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా 93 బ్లాక్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బ్లాక్ సభ్యులతో కలిసి జయ కుమార్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష నేతలపై ఉందని తెలిపారు . రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పై ఉందని జయకుమార్ తెలిపారు . కార్యక్రమంలో 93 బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ , వివిధ పార్టీల నేతలు, మహిళలు పాల్గొన్నారు.

# గీతం పరిశోధక విద్యార్థి జి.హరీష్ కుమార్‌కు డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థి జి.హరీష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'బహుళ-ఇన్ పుట్, బహుళ-అవుట్ పుట్ - పూర్తి రూపం కోసం హైబ్రిడ్ ఫ్రూట్ ఫ్లై-ఆధారిత సాల్ప్ స్వార్మ్ ఆప్టిమైజేషన్ అల్గోరిథం ఉపయోగించి బహుళ-లక్ష్య సింగిల్-ఛానల్ ఆప్టిమైజేషన్'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ హరీష్ పరిశోధన శక్తి సామర్థ్యం, డేటా విశ్వసనీయతను పెంచడం ద్వారా వైర్ లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థలను ఆప్టిమైజ్ చేయడానికి ఒక కొత్త పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.అంతేగాక, స్థిరమైన మొబైల్ నెట్ వర్కుల పెరుగుతున్న డిమాండ్లను పరిష్కరించే ఒక వినూత్న హైబ్రిడ్ అల్గోరిథంను పరిచయం చేస్తుందని తెలియజేశారు. డాక్టర్ హరీష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోనియమ్మ దయతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ దయతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరున్నర దశాబ్దాల కాలంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలను, ప్రజల పోరాటాన్ని గుర్తించి నాడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. తెలంగాణ తెచ్చింది ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన తో కలిసి ఆయన ఎగరవేశారు. అనంతరం వైద్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే 60 ఏళ్ల నాటి కల సాకారం : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మంఘాట్ ఓల్డ్ విలేజ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్ష, 60 ఏండ్ల ఆరాటం ప్రజల అస్తిత్వపు ఆత్మగౌరవ పోరాటం ఈ తెలంగాణ. అమరవీరుల పోరాట ఫలితంగా చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహనీయుల ఆమోదయోగ్యంతో తెలంగాణ నేడు స్వరాష్ట్రమై పులకించినదని అన్నారు. మహనీయుల ఆశయాలతో ఆశయ సిద్ధికై అమరవీరుల ఆత్మార్పణ ఫలితంగా అవతరించిన నేల అని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ బిజేపి తరువున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, పాశం శ్రీశైలం, బసంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ... ఎల్లమ్మబండ లోని ప్రొ.జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గుడ్ విల్ చౌరస్తా వద్ద జెండా వందనం చేసి తెలంగాణ ప్రదాత మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాదాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ స్వామి, జీవన్ రెడ్డి, సమ్మద్, జగదీష్, రాజు, జనార్దన్ రావు, శ్రీనివాస్, రాము, కృష్ణ, లక్ష్మి, కళ్యాణ్, మహేందర్, ధన లక్ష్మి, శ్యామల ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ భవాని శంకర్. శిరీష శంకర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని మరియు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ భవాని శంకర్ గారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం
3 జూన్ 2025

# పేరెంటింగ్‌కు సరికొత్త దిశ చూపే పేరెంట్ షాలా

## యాప్ ను లాంచ్.. స్టోరీ టెల్లర్ రమా రావి, ఎన్.హెచ్.ఎ డైరెక్టర్ మల్లికార్జున రావు, డాక్టర్ రమేశ్




హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రముఖ మనస్తత్వ వేత్త సుధీర్ సంద్రా ఆధ్వర్యంలో సూపర్ ఫ్యామిలీ ఫెస్ట్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా పేరెంట్ షాలా యాప్ ను లాంఛ్ చేశారు. ప్రఖ్యాత స్టోరీ టెల్లర్ రమా రావి, డాక్టర్ ఇప్పలపల్లి రమేశ్, నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ (ఎన్.హెచ్.ఎ) డైరెక్టర్ మల్లికార్జునరావు దీనికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ఈ ప్రోగ్రాం అట్టహాసంగా జరిగింది. 1,300 మందికి పైగా తల్లిదండ్రులు, పిల్లలు ఇందులో పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లల్ని పెంచడం అనేది ఒక ఛాలెంజింగ్ గా మారింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ.. లైఫ్ స్టయిల్ ఇందుకు ముఖ్య కారణాలుగా చెప్పొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది తల్లిదండ్రులు.. వారికి సరైన గైడెన్స్ ఇచ్చే వేదిక కోసం వెతుకుతున్నారు. ఆ పేరెంట్స్ కు పేరెంట్ షాలా యాప్ ఎంతో ఉపయోగపడుతుంది. వారికి ఇదొక మెంటార్ లా సాయం చేస్తుంది. నిపుణుల మార్గదర్శనంతో పాటు కమ్యూనిటీ పరంగా హెల్ప్ అందిస్తుంది. భారతీయ సంప్రదాయాలకు ఆధునిక పేరెంటింగ్ పద్ధతులను జత చేసి బాండింగ్ ను పెంచేందుకు దోహదపడుతుంది. మొబైల్ ఫోన్లకు అతుక్కుపోకుండా చిన్నారులను దూరం చేస్తుంది. అలాగే తల్లిదండ్రుల్లో కాన్ఫిడెన్స్ పెంచి పిల్లల భవిష్యత్ ను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. దీంతో పాటు సుధీర్ సంద్రా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే సూపర్ మామ్ ప్రోగ్రాం. 52 వారాల పాటు ఇది కొనసాగుతుంది. మహిళలు సూపర్ మామ్ గా మారేందుకు అవసరమైన దిశానిర్దేశం చేస్తుంది. ఇదిలా ఉండగా..సూపర్ ఫ్యామిలీ ఫెస్ట్ లో భాగంగా నలుగురు మహిళలను సత్కరించారు. గాలి మహేశ్వరి, నిహారికా రెడ్డి, జయలక్ష్మి, ఇందిర ఐరెనిని ఘనంగా సన్మానించారు. సామాజిక సంక్షేమం కోసం పాటుపడుతున్నందుకుగానూ వీరికి సత్కారం దక్కింది.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అలుపురేగని పోరాటం చేస్తున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మెమోరాండం సమర్పించిన నాయకులు**





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సోమవారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గాంధీ భవన్ లో కలిసి మెమరాండం సమర్పించారు. కొన్ని ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను మహేష్ కుమార్ గౌడ్ కు వివరించిన నాయకులు. సానుకూలంగా స్పందించిన అధ్యక్షులు వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో ఫోన్ లో సంప్రదించి విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. వారు ఇద్దరు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

సీఎం ఓ పేషీలో అజిత్ రెడ్డి ని కలిసిన నాయకులు తెలంగాణ సచివాలయంలో సీఎంఓ ఆఫీస్ లో స్పెషల్ సెక్రటరీ బి అజిత్ రెడ్డి ని కలిసి ఆర్టీసీ కార్మికుల సమస్యల పై ముఖ్యమంత్రితో చర్చించడానికి అపాయింట్ మెంట్ కోరుకు లెటర్ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి పర్మిషన్ ఇప్పిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జి.అబ్రహాం వైస్ చైర్మన్,ఎస్.సాయి రెడ్డి అడిషినల్ జనరల్ , నగేష్ పటేల్ ఉప ప్రధాన కార్యదర్శి,వి.ఎస్.గౌడ్ కల్చరల్ సెక్రటరీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ :బాచుపల్లి మండల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశంలో సోమవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఛైర్మన్ గా సయ్యద్ సలీమ్, అధ్యక్షుడిగా సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఖాన్, జనరల్ సెక్రటరీగా ఎం.ఏ.నబీ షర్ఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ షకీల్, సలహాదారులుగా సయ్యద్ ఫరూఖ్, ఎండి. జహంగీర్, ఎండి. మొయినుద్దీన్, ఎండి. జహంగీర్, వైస్ ప్రెసిడెంట్లుగా మొహమ్మద్ సలీమ్, అబ్దుల్ ఖలీల్, సయ్యద్ అక్బర్, పాషా భాయ్, ఎండి. సలీమ్, సయ్యద్ హబీబ్, జాయింట్ సెరెటరీలుగా ఎండి. అల్తాల్, ఎండి. షర్ఫుద్దీన్, సయ్యద్ షానవాబ్, షంషుద్దీన్, ఎండి. షకీల్, ఖాజా పాషా, ఎండి. మున్నా, ఎండి. అలీ, కోశాధికారిగా మొహమ్మద్ సగీర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అందరం కలిసికట్టుగా సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు.

# బిజెపి నగర ఆఫీసులో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగర ఆఫీస్ లో బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను నేతలు ఆవిష్కరించారు. తెలంగాణ ఏర్పాటులో బిజెపి పాత్ర కీలకమని స్పష్టం చేశారు. పార్లమెంటులో బిజెపి మద్దతుతో తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్, నాయకులు నందకిషోర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మాధవి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎస్సీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ ఎన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా గుడి రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

## సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులకు కాలనీ అసోసియేషన్ కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని సాయిబాబా గుడి రోడ్డులో దీర్ఘ కాలికంగా తీవ్రసమస్యగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. సుధీర్ఘ నిరీక్షణ అనంతరం పనులు జరుగుతుండడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, జిహెచ్‌ఎమ్‌సి జోనల్ కమీషనర్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, జిహెచ్‌ఎమ్‌సి కాంట్రాక్టర్‌కు ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కాలనీ వాసుల తరపున కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నాగరాజు, రామనాధరెడ్డి, రామ్మోహన్, ప్రభాకర్, కోటేశ్వరయ్య, రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### నూతన సిఐ మహేశ్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వాసు చౌదరి, చంద్రయాదవ్**

వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిఐ మహేష్‌గౌడ్‌ను బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వాసు చౌదరి, సీనియర్ నాయకులు చంద్రయాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దిలీప్‌గౌడ్, నవీన్ తదితరులు ఉన్నారు.

### ప్రొఫసర్ జయశంకర్ సార్‌కు విశ్వకర్మ నాయకుల నివాళి

**జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కౌలె జగన్నాథం**



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ చౌరస్తాలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి, శ్రీకాంతాచారి విగ్రహానికి విశ్వకర్మ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం నిరంతరం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ త్యాగం మరువలేనిదని, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితం కావాలని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కళలు కన్న సామాజిక తెలంగాణ కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు కనపక్కిల కూనాచారి, జనగామ అధ్యక్షులు నరసింహాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకనం సోమవారం వినాయక్ నగర్ సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహిం చారు. సీపీఐ మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్య దర్శి టి.యాదయ్య గౌడ్ హజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కొంగ ప్రభాకర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జే.వెంకటరమణ, ఎస్ కె అజీజ్, సయ్యద్ యూసఫ్, బి.నరేందర్, యాదగిరి, వెంకటేష్, మహిళ నాయకురాలు కమలమ్మ పాల్గొన్నారు.-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# నెరవేరని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు

- తుంగలో తొక్కిన కెసిఆర్, అదే బాటలో కాంగ్రెస్

-సామజిక తెలంగాణ సాధనకు మరో పోరాటం తప్పదు

-ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని ముఖ్యమంత్రిగా కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కాడని, నేడు అధికారంలోఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఖజానా ఖాళీ పేరుతో అదే బాటలో నడుస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నీళ్లు, నిధులు, నియామకాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకుండా10 ఏళ్ళు గారడీ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడిస్తే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. హైదరాబాద్, లిబర్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా డాక్టర్ దిద్ది సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు .తెలంగాణ ఏ ఒక్కరి వల్లో రాలేదని, ఎందరో ప్రాణ త్యాగాలతో వచ్చిందని, రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్ళు పూర్తి కావస్తున్నా ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోవడం దారుణమన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు సామజిక న్యాయం సక్రమంగా అమలుచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు దగ్గరై పనిచేయాలని సూచించారు. లేకుంటే సామజిక తెలంగాణ సాధనకు మరో పోరాటం చేస్తామని డాక్టర్ దిద్ది సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు విజయ్ మల్లంగి, అజీమ్ బైగ్, డా. లక్ష్య నాయుడు, షాబాజ్,?సుధరాణి, రాకేష్ రెడ్డి, లియాఖత్ ఖాన్, రాకేష్ సింగ్, భాస్కర్, ఆహాసాన్. ఎస్యెన్. రెడ్డి, రమ్య గౌడ్, రాకేష్, పవర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ లైబ్రరీ చౌరస్తా ( బడా గణేష్, పి జె ఆర్ గారి విగ్రహం వద్ద ) జాతీయ పతాకాన్ని ఎగురవేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్



వనస్థలిపురం ఇన్ స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.



మల్కాజిగిరి బాలుర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ శ్రవణ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమ ర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వేంకట రమణ, జయ లక్ష్మి, ఆశ, శ్రీధర్, వీరేష్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.-మల్కాజిగిరి,మేజర్ న్యూస్

# కాంగ్రెస్ పాలనలో నెరవేరుతున్న ప్రజల ఆకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను 100% నెరవేరుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవను హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని మెల్కోటే పార్క్ మరియు ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎక్స్ రోడ్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పాలనలో ప్రజాధనం కెసఆర్ కుటుంబం ఖాతాలోకి వెళ్లిందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల్లో కెసిఆర్ పాలన ఘోరంగా విఫలమైందని చెప్పారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తమ ఆకాంక్షలను నెరవేర్చే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆకాంక్షల మేరకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడని అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లను కాంగ్రెస్ ప్రభుత్వం గెలుస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, నయీమ్, ప్రభాకర్, పూర్ణచందర్, గ్యాని, ప్రియరాజ్, గణేష్, అశ్విన్,సర్ఫరాజ్, ఓం ప్రకాష్, రమేష్, జోసెఫ్, బాలకృష్ణ, మహేష్, జైస్వాల్, శేఖర్,అజర్, జై కృష్ణ, జహీద్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం

### కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందిని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరామయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మిర్జాలగూడ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుడు బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హజరై, జాతీయ జెండాను ఎగర వేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె హ కేక్ కట్ చేసి పంచి పెట్టి, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీర్జాలగూడా చౌరస్తా నుండి మల్కాజిగిరి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా తరలి వెళ్లి, బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరం,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ క్రైస్తవులకు ప్రాధాన్యత కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ, ఉద్యోగ, సంక్షేమ పథకాల్లో తెలంగాణ క్రైస్త వులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ క్రైస్తవ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద క్రైస్తవ నాయకులు కేక్ కట్ చేసి ఆవిర్భావ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత క్రిస్టియన్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ అడ్వైజర్ కోఆర్డినేటర్ బిషప్ భాస్కర్ ముల్కల కేక్ కట్ చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ పోరాటం చేసిన అన్ని వర్గాలతో పాటు క్రైస్తవులు, దళిత క్రైస్తవులు కూడా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు అని తెలిపారు. కొందరు క్రైస్తవ యువకులు తెలంగాణ పోరాటంలో అసువులు బాసారని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రైస్తవ అమరవీరులకు నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల్లో భాగంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ క్రైస్తవ నాయకులు జెరుసలేము మత్తయ్య కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రైస్తవ ఉద్యమకారులు రాబర్ట్, జాకబ్ ఆనంద్ , దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ క్లస్టర్లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ తిరుమలగిరి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, డాక్టర్ సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం అధికారికంగా ప్రారంభించారు. జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగమైన ఈ కార్యక్రమము 100 రోజుల పాటు కంటోన్మెంట్ ఏరియాలోని వివిధ బస్తీలల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి వ్యాధి పట్ల అవగాహన చికిత్సకు సంబంధించిన అన్ని వివరాలు తెలుపుతారు. ప్రముఖ ఆరోగ్య అధికారులు, సమాజ సేవకులు,స్థానిక నాయకులు హాజరైన ఈ ప్రారంభ కార్యక్రమం, హైదరాబాద్లో టీబీ నిర్మూలన ప్రయత్నాలను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లడానికి, ముందస్తు గుర్తింపు,ఉచిత చికిత్స సమాజ సమీకరణ ద్వారా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. హైదరాబాద్ నవీన రోగ నిర్ధారణ, సమాజ మద్దతు అవగాహన కార్యక్రమాల ద్వారా టీబీని నిర్మూలన చేయడానికి కట్టుబడి ఉంది. లక్షణాలను ముందస్తుగా గుర్తించడం సకాలంలో చికిత్స ప్రాణాలను కాపాడడానికి కీలకం." ట్యూబర్క్యులోసిస్ (టీబీ) యొక్క సాధారణ లక్షణాలు: ఈ క్రింది లక్షణాలు కనిపిస్తే వైద్య సలహా తీసుకోవాలని తెలిపారు.రెండు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగే నిరంతర దగ్గు రక్తం,శ్లేష్మం తో దగ్గు శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గినప్పుడు ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం వివరించలేని బరువు తగ్గడం అలసట లేదా బలహీనత సాయంత్రాల్లో జ్వరం రాత్రిపూట చెమటలు ఆకలి లేకపోవడం శ్వాస ఆడకపోవడం గొంతు వద్ద ఉన్న శోషరస గ్రంథుల వాపు కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ అవంతి, టిబి మెడికల్ అధికారి డాక్టర్ సరిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం, లక్షణాలను నివేదించడానికి లేదా సహకరించడానికి, టీబీ హెల్ప్లైన్ను సంప్రదించండి: 1800-11-6666 లేదా %ఎఘఅఅంఋ.స్త్రశీజ.అఅ%ని సందర్శించండి.

# బీజేపీ మద్దతుతోనే తెలంగాణ ఏర్పడింది

### బీజేపీ నేతలు దీపక్ రెడ్డి, గౌతమ్ రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ నగర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దోచుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు. బీజేపీ సీనియర్ నేత గౌతమ్ రావు మాట్లాడుతూ.. ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని, ఆ ఆశయాన్ని సాధించడంలో కేసీఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆనంద్ గౌడ్, ఓ. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, నంద కిషోర్, పందిర్ల ప్రసాద్, వినోద్ యాదవ్, యశ్వంత్, అమృత, అనంత లక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు బీఆర్ఎస్ నాయకులు మౌలాలి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమనాయకులు మహ్మద్ ఉస్మాన్, భాగ్యనంద్ రావు, మౌలాలి డివి జన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, సీని యర్ నాయకులు మహ్మద్ సాదిక్, ఆదినారా యణ,సంతోష్ గుప్తా, బుద్ధి నర్సింగరావు, సంపత్ గున్నాల ప్రవీణ్ గౌడ్, మారుతీ ప్రసాద్, సాయి, జియో అలీ పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు..



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎన్నో త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం కలగాలని సికింద్రాబాద్ ఎమెలల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు. సికింద్రాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను తాము నిర్వర్తించామని తెలిపారు. కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేతల రామేశ్వర్ గౌడ్‌తో పాటు సీతాఫలమండి ఆసుపత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.

# సుల్తాన్‌బజార్–ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తౌనందున ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సుల్తాన్‌బజార్,ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తాన్‌బజార్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చుట్టుపక్కల బస్తీల్లోని పల్లు ఏక్కువగా పాఠశాలలకు వచ్చేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు,,ఉపాధ్యాయులు పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం,బస్తీల్లోని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమంలోకూడా విద్యార్థుల సంఖ్య పెరిగేవిధంగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు సన్మానంతోపాటు సర్టిఫికేట్లను ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఉస్మాన్‌గంజ్‌లోఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి, రెండు విభాగాల్లో ఉన్న పాత భవనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.



పాఠశాల ఆవరణలో గతంలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉండడంతో కాంట్రాక్టర్‌కు నిధులు చెల్లించవద్దని ఉపాధ్యాయులను ఆదేశించారు. పిల్ల విద్యా ప్రమాణాలు పెరగాలంటేఊ గుణాత్మకమైన విద్యతోపాటు పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఇంగ్లీషుతోపాటు ఉర్దు మీడియం పిల్లల హాజరు శాతంతోపాటు కల్పించిన సదుపాయాలపై అధికారులతో తెలుసుకున్నారు. జూన్,15 నాటికి పాఠశాలకు పెయింటింగ్స్ చేపట్టాలని,పాఠశాలలో పిల్లల సంఖ్య పెరిగేలా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు,ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,ఏ.డి. శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ. షఫిమియాన్, డి.ఈ. ఆశీర్వాదం,ప్రధానోపాధ్యాయురాలు మాధురి, విజయలక్ష్మి, శోభ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శీలం సరస్వతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా...ఆంజనేయ ఆలయ జీర్ణోద్ధారణ పున: ప్రతిష్ఠాపన మహోత్సవం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని ప్రసిద్ధి చెందిన అతి పురాతనమైన శ్రీ హను మాన్ దేవాలయంలో సోమవారం శ్రీ భక్తాం జనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభం

పునఃప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజ రైనారు. ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేకి దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కే.వెంకన్న పూర్ణకుంభంతో ,ప్రధాన అర్చకుల వేదమంత్ర అర్చనలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మల్కాజిగిరిలో 400 సంవత్సరాల పైబడిన పురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం, శ్రీ హనుమాన్ దేవస్థానం శ్రీ సాంగ సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాలు పంచుకోవ డం తనకంఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కే.వెంకన్న, ఎగ్జిక్యూటివ్ అథారిటీ డోనర్స్ డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, మండల రాధాకృష్ణ యాదవ్, ఎడ్ల కనకయ్య, దేవాల య కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్, జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు బద్దం పరుశురాంరెడ్డి, జెఏసి వెంకన్న,జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : 14ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ పతాకాన్ని, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. సీనియర్ నాయకులు కార్యకర్తలతో స్వీట్లు తినిపించుకొని ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశం యొక్క అతిపెద్ద క్రికెట్ ఉత్సవం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో టి 10 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఎస్ ఎస్ పి ఎల్ %–% తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి మరియు గోవా రాష్ట్రాలలోని లోతైన స్థాయిలోని ప్రతిభను వెలికితీసేందుకు రూపొందించబడింది. ఈ ఆగస్ట్‌లో అత్యుత్తమ 12 బృందాలు భారతదేశంలో ఇప్పటి వరకు ఎన్నడూ లేని రీతిలో 3 కోట్ల ప్రైజ్ మనీ కోసం పోటీ పడతాయి.

# హైద్రాబాద్ కలెక్టర్‌ను కలిసిన టీజీవో నేతలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా టీజివో ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అనుదీప్ దురిశెట్టిను మర్యాదపూర్వకంగా కలసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారు కూడా తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో టీజీవో అసోసియేషన్ సభ్యులు మరియు ఉద్యోగుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్, కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, అసోసియేట్ అధ్యక్షులు అశన్న, ఉపాధ్యక్షులు సురేందర్ గతదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం-బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని టెంపుల్ బస్ స్టాప్ సెంటర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా, వందలాది మంది విద్యార్థులు, యువత ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటంతో స్వరాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

నాడు కేసీఆర్, నేడు రేవంత్ పాలనలో తెలంగాణాను ఆగం చేశారని, మిగులు బడ్జెట్తో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఉచిత హామీలతో అప్పుల కుప్పగా మార్చారని ఎద్దేవా చేశారు. రైతులు, కర్షకులు, విద్యార్థులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్, ఐటి కంపెనీలు ఇలా అన్ని రంగాల్లో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని, ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మీడియా సాక్షిగా మాట్లాడిన వ్యాఖ్యలు వారి పాలనా వైఫల్యాలను తెలిపుతుందని అన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. మోది ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తొందని అన్నారు. రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఫోర్ వే రోడ్డు లైన్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద మూడు నెలలకు సరిపడా ఉచిత సన్న బియ్యం, ఆయుష్మాన్ భారత్, భేటీ పడవా భేటీ బచావో, స్కిల్ డెవలప్మెంట్, ఖేలో ఇండియా వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు చేరవేసేలా వారందరికీ భోరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ భరోసా కేంద్రాలను ఉపయోగించుకొవాలని గాడి తప్పిన రేవంత్ రెడ్డి పాలనకు విసిగిపోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుపు ఖాయమని ఈ సందర్భంగా కాంతారావు గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమశేఖర్, భగవంత్, గోపి, మురళి, రఘురాం, సత్యనారాయణ, వెంకటరమణ, సంతోష్, సూరి బాబు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీనగర్ లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మలి దశ ఉద్యమకారులు మోనార్ భాగ్యా నంద్ రావు, తోట నాగేష్, మహ్మద్ ఉస్మాన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య తదితరులు హజరై జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవవందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు అసువులు బాసారని వారి
త్యాగాలను గుర్తించి, ఆనాడు తెలంగాణ ఉద్యమ రథసారధి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకుని వెళ్ళారని తెలిపారు. తామంతా కేసీఆర్ వెంట నడిచి ఎన్నో కేసులతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నామని చెప్పారు.
కేసీఆర్ పోరాటం, తుదకు ఆమరణ నిరా హార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి, బంగారు తెలంగాణ చేశారని కొనియాడారు. మళ్ళీ కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ కోరుకుం టున్నట్లు బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమర వీరులకు ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుడం పల్లి శ్రీనివాస్ గౌడ్, ఎండిసాథిక్, ఆదినారా యణ, సంతోష్ నాయుడు, బుద్ది నర్సింగ్ రావు,సంతోష్ గుప్తా, బాలస్వామి, సంపత్, గున్నాల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నా రు

# ఆకాష్ ఎడ్యుకేషనల్స్ లో...5 గురు జేఈఈ అడ్వాన్స్డ్ లో టాప్ స్కోరర్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పరీక్షా సిద్ధతా సేవల్లో దేశీయ నాయకుడైన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ గర్వంగా ప్రకటించింది. హైదరాబాద్కు చెందిన 5 మంది విద్యార్థులు ప్రఖ్యాత జేఈఈ అడ్వాన్స్డ్ 2025 లో టాప్ స్కోరర్స్గా నిలిచారు. ఇది దేశంలోని అత్యంత కఠినమైన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ఒకటి. ఫలితాలను ఐఐటి కాన్పూర్ ప్రకటించింది.
ఈ అత్యుత్తమ ప్రదర్శన విద్యార్థుల నిబద్ధత, వారి నిరంతర కృషి, నిపుణుల ఆకాష్ అధ్యాపకులు అందించిన శాస్త్రీయ సహకారం ద్వారా సాధ్యమైంది.
గమనార్హమైన ఆల్ ఇండియా ర్యాంక్ విద్యార్థులు:
కొత్త ధనుష్ రెడ్డి (74),సమ్హిత పోలాడి (130) హర్ష్ ఎ. గుప్తా (210),రఘువన్ ఎపూరి (770), విశ్వ నవదీప్ గుంజె (877),ఈ విద్యార్థులు ప్రత్యేకంగా జేఈఈ అడ్వాన్స్డ్ కోసం రూపొందించిన ఆకాష్ తరగతి ప్రోగ్రామ్లో శిక్షణ పొందారు. విద్యార్థులు మాట్లాడుతూ, "ఊహించని ఈ విజయానికి ఆకాష్ మాకు అందించిన బలమైన అకడమిక్ ఫౌండేషన్, నిరంతర మార్గదర్శకత కారణం. క్లాస్రూమ్ శిక్షణ పాఠ్యపరమైన కంటెంట్ సహాయం ద్వారా సవాలైన కాన్సెప్ట్లు తక్కువ సమయంలో నేర్చుకోవడానికి అవకాశం లభించిందని తెలిపారు. డాక్టర్ ధీరజ్ మిశ్రా, చీఫ్ అకడమిక్, బిజినెస్ హెడ్, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, విద్యార్థుల అభినందించారు.ప్రతి సంవత్సరం జేఈఈ అడ్వాన్స్డ్, మైన్ క్వాలిఫై అయిన విద్యార్థుల కోసం ఐఐటి లలో ఒకటి నిర్వహిస్తుంది. మైన్ ద్వారా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్, ఇతర



కేంద్ర-సహాయిత ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. ప్రవేశం పొందడానికి మాత్రం జేఈఈ అడ్వాన్స్డ్లో ప్రవేశ పరీక్ష అతి కీలకం. అయితే, అడ్వాన్స్డ్కు హాజరు కావాలంటే మైన్ రాయడం తప్పనిసరి .ఆకాష్, హై స్కూల్ ఇంటర్ మీడియేట్ విద్యార్థుల కోసం పలు కోర్సు రూపాల్లో ఐఐటీ ఎజేఈఈ శిక్షణ అందిస్తుంది. ఇటీవల, కంప్యూటర్ బేస్డ్ ట్రైనింగ్పై దృష్టి మరింత పెరిగింది. దాని ప్రత్యేక ఐట్యూటర్ ప్లాట్ఫామ్ ద్వారా రికార్డ్ చేసిన వీడియో లెక్చర్లు అందుబాటులో ఉన్నాయి, వీటి ద్వారా విద్యార్థులు తమకు తగిన వేళలో నేర్చుకోవచ్చు. అదనంగా, మాక్ టెస్టులు అసలు పరీక్ష వాతావరణాన్ని అనుభవించడానికి నమ్మకాన్ని పెంచుకోవడానికి సహాయపడతాయని తెలిపారు.

## శ్రీ భవాని భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:శ్రీ భవాని భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద ముఖ్యఅతిథిగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అన్నారు. అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నాగప్ప, అధ్యక్షుడు బాలయ్య, రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ కార్ల తిరుపతి రెడ్డి, కోశాధికారి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎం డి యూసుఫ్, ఎల్లా రెడ్డి, ఆరోగ్యం, వేణు, సుధాకర్ రెడ్డి మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సత్కారంఃతెలంగాణ జాగృతి నిర్వహించిన కవిసమ్మేళనంలో తెలంగాణ తల్లి రూపశిల్పి(ఉద్యమ) బైరోజు వెంకటరమణాచారి(బీవీఆర్ చారి)ని తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత ఆత్మీయంగా సత్కరించారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్



**వేడుక :**ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఆర్టీసీ క్రాస్రోడ్స్లో జాతీయ జెండా ఎగురవేసారు ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు చౌరస్తాలో వేడుకలు జరిగాయి.ప్రొ.జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్త విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలి

### :కార్పొరేటర్ గున్నాలసునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయించాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. సోమవారం నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిం చిన 'సమస్యల స్వీకరణ' కార్యక్రమానికి హజరైన కార్పోరేటర్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మౌలాలిలో అత్యవసరంగా చేపట్టాల్సిన కొన్ని పనులు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కాలనీల లో అంతర్గత, ప్రధాన రహదారులు మిగతా డివిజన్ల కంటే మరింత అధ్వాన్నంగా ఉన్నా యన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకుని, ఈ పనులన్నిటికీ నిధులు మంజూ రు చేయించాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, సెక్ర టరీ వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్దిస్టులకు బౌద్ధ విగ్రహాలు బహుకరణ!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గగన్మాలిక్ ఫౌండేషన్-ముంబాయిసౌజన్యంతో నగరానికి చెందిన లతారాజు ఫౌండేషన్ నిర్వహణలో ప్రముఖ బుద్ధిస్టులకు ఇత్తడి బుద్ధ భగవానుని విగ్రహాలు ఉచితంగా బహుకరించారు.సుమారు 111 బుద్ద విగ్రహాలు బౌద్ధ విగ్రహాలకు అందించారు.ఈ సభకు ప్రముఖ నటుడు(సోనీటీవీ సీరియల్ నటుడు,రాముడు,కృష్ణుడు, గౌతమ బుద్ద పాత్ర ధారి,గగన్మాలిక్ ఫౌండేషన్ అధినేత)గగన్మాలిక్,మహారాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధినేత సిద్ధార్థ ,ముంబాయి సీనియర్ బుద్ధిస్టు శ్రీరామమూర్తి, ప్రముఖ అంబేద్కరిస్టు పీఎస్ఎన్మూర్తి, లతారాజా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేకేరాజా, ట్రస్టీ డా.సిద్దోజీరావు,ఆరీపీఐ నాయకులు రాందాసు, దుర్గాప్రసాద్, డా,సత్తయ్య,రాజేశ్వరరావు,న ర్సింగ్రావు, బీ.శ్యాం,ప్రవీణ్,నటరాజ్, తాతారావుకాంబ్లే, నల్లాసూర్యప్రకాశ్, డా.వెంకటేశ్వర్లు,చింబోరే, పి.రత్నం తదితరులు పాల్గొన్నారు.బౌద్ధం ప్రాముఖ్యతను, ప్రచారాన్ని గూర్చి వక్తలు ప్రసంగించారు. ఈమేరకు నిర్వాహకులు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్, ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలో రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించిన ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ లో జాతీయ పతాకాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని రాగం నాగేందర్ యాదవ్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, పిల్లి యాదగిరి, షఫీ, సుధాకర్ రెడ్డి, రవీందర్, కుటుంబ రావు, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, మల్లేష్ యాదవ్, నర్సింహా, ముసలయ్య, రవి, దస్తగిరి, సుగుణరావు, దానయ్య, అజాజ్, రజాక్, అక్బర్, సతీష్, వెంకటేష్, ఖాజా, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మల్లికాంబ, మహేశ్వరి, ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, అడ్వైసర్ కాంచన, ఈసీ మెంబర్లు ప్రసాద్, రాజ్ కుమార్, హైమ, కృష్ణ శ్రీనివాస్, మాధవ్, సరస్వతి, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార స్వామి, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సుజాత, కనకలక్ష్మి, ముంతాజ్ బేగం, లక్ష్మి, కుమారి, జయమ్మ, సుధారాణి, సబియా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలకు చెక్ : ఎమ్మెల్యే గాంధీ




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లై ఓవర్ ను త్వరలో ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు పూర్తయిన సందర్భంగా ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి %ాూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్కు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ)లో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిల్పా లే-ఔట్ స్టేజ్ 2 ఫ్లైఓవర్ లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు తుది దశలో ఉన్నాయి అని, అతి త్వరలో ప్రారంభోత్సవం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు డీఈ హరీష్, ఏఈ శివ కృష్ణ , ట్రాఫిక్ సిఐ సురేష్, నాయకులు గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , జంగయ్య యాదవ్, సత్యనారాయణ, చాంద్ పాషా, శశాంక్, గణపతి, బస్వరాజు, ఖాసీం, ప్రభాకర్ రెడ్డి, నగేష్, బాబు, రాజేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## డలాస్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమెరికా డలాస్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డలాస్ లోని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, ఇతర మహిళలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, బీఆర్ఎస్ సర్కారు బతుకమ్మ ఉత్సవాల ఖ్యాతిని పెంచిందని అన్నారు.

## శక్తినగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి సంబురాలు చేసుకున్న కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీవాసులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబురాలు చేసుకున్నారు. కాలనీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్, గౌరవ అధ్యక్షులు కాసర్ల వెంకట్‌రెడ్డి, కోశాధికారి కొత్త కిష్టయ్య ముదిరాజ్, సంతోష్‌రెడ్డి, మాలింగం, హర్షవర్ధన్, నాయిని రామ్‌రెడ్డి, గంజి కృష్ణ, యాదవరెడ్డి, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నాంపల్లి వెంకటేష్, సనత్‌కుమార్, యాదవరెడ్డి, మద్ది యాదగిరిరెడ్డి, జింకపల్లి రామ్‌రెడ్డి, మైసయ్యగౌడ్, నవరత్నకుమార్, మహేందర్‌రెడ్డి, ఐలయ్యముదిరాజ్, రాజేంద్రప్రసాద్, రత్నాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూనీళా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి

### 13వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానంద నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావసు నామ సంవత్సర జ్యేష్టమాసం శుక్లపక్షం సప్తమి తిథి మొదలు దశమి వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పులిగోళ్ల శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సోమవారం 2వ తేది ఉదయం 6 గంటలకు శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, 7.30 నిలకు భగవత్ ప్రార్థనవిశ్వక్షేన ఆరాధన పుణ్యాహవాచనం, అంకుర్ర్పాణము, వైనతేయ ప్రతిష్టా బుత్విక్ వర్ణం యాజమాన్య దీక్షాస్వీకరణ, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్టి జరుగును కావున భక్తులు అధక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## అమవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రము : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, మంజుల రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు , మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు వందనం సమర్పించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అన్నారు. అమరుల త్యాగాల ఫలితంతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి సంక్షేమం, అభివృద్ధి అనే మార్క్ ను చేసి చూపిస్తామని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో నే అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని అన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తింపుగా జాతిపితగా ప్రకటించాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తన తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం సాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర జాతిపితగా ప్రకటించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జలదృశ్యంలో ప్రత్యేక సభ నిర్వహించారు.

ఫెడరేషన్ చైర్మన్ రాపూర్ జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ఎం బి సి మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జా సత్యం తదితరులు హాజరయ్యారు. బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ 'రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించిన మహా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేసి, చివరి శ్వాస వరకు ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. 96 ఏళ్ళ వయసులోనూ ఢిల్లీలో జరిగిన నిరసనల్లో పాల్గొని కేంద్రాన్ని కదిలించారంటే ఆయన త్యాగశీలత ఎంత ఉందో అర్థమవుతుంది." అని అన్నారు. నేటి రాజకీయ నాయకులకు బాపూజీ ఆదర్శప్రాయుడిగా నిలవాలని, ఆయన జీవితం ప్రజాప్రయోజనాల కోసం రాజకీయాలు ఎలా ఉండాలో తెలిపే మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రాజకీయాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించాలని భావించిన నాయకుడు కొండా అని కొనియాడారు. బాపూజీని జాతిపితగా ప్రకటించడమే కాకుండా, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాలని, విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఈ సమయంలో బీసీ సమాజానికి న్యాయం చేయాలంటే బాపూజీని జాతిపితగా ప్రకటించడం ద్వారా చరిత్రలో నిలిచిపోవచ్చని భావం వ్యక్తం చేశారు.

## 2025 ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అద్భుత విజయం




బంజారాహిల్స్,మేజర్ న్యూస్: రెసోనెన్స్ జూనియర్ కాలేజీ, హైదరాబాద్ విద్యార్థులు %JEE% అడ్వాన్స్డ్ 2025 ఫలితాల్లో అసాధారణ విజయాలు సాధించారు, విద్యార్థి పల్లా శివ సంకేత్ రెడ్డి, %IIT% ఫౌండేషన్ లేకుండానే ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 102వ ర్యాంక్ సాధించి చారిత్రాత్మక ఘనత నమోదు చేశారు, ఇది తెలుగు రాష్ట్రాల చరిత్రలో రెసోనెన్స్ హైదరాబాద్కు కొత్త మైలురాయిగా నిలిచింది, 21 మంది విద్యార్థులు 1000 లోపు ర్యాంకులు సాధించగా, 170 మందికి పైగా విద్యార్థులు దేశంలోని ప్రముఖ %××%లలో ప్రవేశం పొందనున్నారు, "సరైన మార్గదర్శనం, దృఢ సంకల్పం, నిరంతర శ్రమతో టాప్ ర్యాంకులు సాధ్యమని శివ సంకేత్ నిరూపించాడు, ఈ విజయం మన విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, తల్లిదండ్రుల మద్దతుకు నిదర్శనం" అని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు నార్రా గారు అన్నారు,

# దశాబ్దాల కల నిజమైన రోజు

### అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో సోమవారం కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సుధీర్ఘ స్వప్నం.. సాకారమైన దినం నేడు.. దశాబ్దాల ఆశయాలు.. ఆశలు ఆకాంక్షలు ఫలించిన రోజు.. 60 ఏండ్ల కలనిజమైన రోజు జూన్2 నేడు పరిపూర్ణ రాష్ట్రం హక్కుకోసం పోరాడిన ప్రతి తెలంగాణ వాసికి వందనం అని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరవలేనివని, వారికి ఇవే మా జోహార్లు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, బోల్లు శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరరావు, జాహెద్ షరీఫ్ బాబా, రోణంకి జగన్నాథం, యావరెడ్డి, కృష్ణారావు, జితేందర్, శ్రీనివాస్‌రెడ్డి, చాంద్‌సాబ్, మల్లికార్జున్, మాధవచారి, రాంబాబు, మల్లేష్, విజయ్‌గౌడ్, మధు, సంజీవరెడ్డి, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, అమ్ములు, లక్ష్మి, రేవతి, వెంకటమ్మ, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.